


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 30 డిసెంబర్ 2024



## బతుకు భరోసా కోసం బడిపంతుల పోరాటం

# భవిష్యత్తు విద్య కోసం విద్యార్థుల ఆరాటం

- 19 రోజులుగా కొనసాగుతున్న పంతుల్ల సమ్మె
- సిలబస్ పూర్తికాక విద్యార్థుల ఆందోళన
- పిల్లల చదువుల కోసం తల్లిదండ్రుల ఆవేదన
- కేబినెట్ లో పరిష్కారం చూపాలని ఉపాధ్యాయ, పోషకుల వినతి

2లో..




సూర్య,రాయికల్(వాసరి రవి)



విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు,ఇతర వెనుకబడిన తరగతులు,మైనారిటీ వర్గాలు,దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యా సౌకర్యాలను అందించడానికి ప్రవేశపెట్టిన పథకం.. బడిపంతుల్లా బతుకు భరోసా కోసం చేస్తున్న ఉద్యమంతో,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబీవీ,మోడల్ స్కూల్ లలో విద్యాభ్యాసం కుంటు పడింది.దీంతో ఓ పక్క విద్యార్తినిలు ఆందోళన చెందుతుంటే,మరోపక్క విద్యార్థినిల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# సంక్రాంతిలోపు "ఫీజు రీయంబర్స్ మెంట్" చెల్లించాల్సిందే

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తక్షణమే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిందే...
- మన్మోహన్ సింగ్‌ను రబ్బర్ స్టాంప్‌గా మార్చింది కాంగ్రెస్ కాదా?
- దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి సన్మానం





సూర్య కరీంనగర్ ప్రతినిధి

వచ్చే సంక్రాంతి లోపు 'ఫీజు రీయంబర్స్ మెంట్" మెత్తాన్ని చెల్లించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరు వాత మహోద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తీరుతామని అల్టిమేటం జారీ చేశారు.

(మిగతా 2లో)

# హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

- భార్య పిల్లలకు కూడా పురుగుమందు తాగించిన వైనం...
- భార్య పిల్లల పరిస్థితి విషమం..
- అప్పుల బాధ ఆత్మహత్యకు కారణమని అనుమానం...
- లింగన్నపేటలో తీవ్ర విషాదం...
- స్వగ్రామం లింగన్నపేటకు చేరిన మృతదేహం



సూర్య గంభీరావుపేట

ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధ భరించలేక హెడ్ కానిస్టేబుల్ కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల లోకి వెళ్తే..గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బండారి బాలకృష్ణ (34) సిరిసిల్ల - సర్దాపూర్ దగ్గర 17 వ బెటాలియన్ పరిధిలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడికి భార్య మానస పిల్లలు యస్వంత్ అశ్రీత్ ఉన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాలకుంట కాలానిలో ఎ ఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబంతో సహా నివాసం ఉంటున్నాడు. శనివారం రాత్రి భార్య మానస తో పాటు తన ఇద్దరు పిల్లలు పురుగుల మందు తాగి ఆత్మహత్యం చేశారు. అనంతరం బాలకృష్ణ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో భార్య మానస తో పాటు ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కానిస్టేబుల్ బాలకృష్ణ అప్పుల బాధతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఇటీవలే కొత్త ఇల్లు కొనుగోలు చేయడం, మిగతా అప్పులు కూడా పెద్ద మొత్తంలో ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్ బాలకృష్ణ మృతదేహాన్ని (మిగతా 2లో)

# ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**
**- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**- వేడుకల సందర్భంగా డీజే లు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు వినియోగిస్తే ఉపేక్షించం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తుందన్నారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించమని ఎస్పి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలైనా నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా డి జేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా పోలీస్ శాఖ నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100నంబర్‌కు సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.



ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇళ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలియజేశారు.

**- నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల సూచనలు**

- డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది
- ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్ళు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టి,అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు
- బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు తప్పవు
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం. వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం

# మహిళ ఉద్యోగి వేధింపులు తాళలేక సింగిల్ విండో డైరెక్టర్ ఆత్మహత్య

**- చికిత్స పొందుతూ మృతి**
**- నా చావుకి ముతా రేణుక, ఆమె తమ్ముడు ముతా అశోక్‌లు కారణమంటూ సింగిల్ విండో డైరెక్టర్ సూసైడ్ నోట్**

**సూర్య కోనరావుపేట**

మహిళ వేధింపులు తాళలేక సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో చోటు చేసుకుంది. కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య (52) ఐకెపి సీసీగా పనిచేసే ఓ మహిళ వేధింపులు తాళలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు.అతని వద్ద తను రాసిన సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు.



బాధిత కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పల్లం సత్తయ్య సింగిల్ విండో డైరెక్టర్‌గా, వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలో ఐకెపి సీసీగా పనిచేసే ముతా రేణుక డైరెక్టర్ సత్తయ్యను లోబరుచుకొని ఆర్థిక అవసరాలకు వాడుకొని ఇల్లు కొనివ్వాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో తీవ్ర మనోవేదనకు గురై గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు.విషయాన్ని సత్తయ్య చెల్లెలుకు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య మల్లవ్వ, కుమారుడు మనోహర్, కూతురు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు

**- డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
**- జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్**

**సూర్య, వీణవంక**



మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ పేర్కొన్నారు. వీణవంక మండలంలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ కిషోర్ మాట్లాడుతూ డిసెంబర్ 31 వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాలన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్, రెస్టారెంట్లు, ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలని అన్నారు. 31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిని అదుపులోకి తీసుకొని జరిమానా, వాహనం సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు చేయడం, బైండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాఫ్టీ టీమ్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని నియమించామని, అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెట్టే వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. డీజే లాంటి సౌండ్ సిస్టమ్‌లు, మైకులు ఉపయోగించడం, బాణసంచ పేల్చడం లాంటివి నిషేధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**సూర్య మల్లాపూర్**



డిసెంబర్ 31న అల్లర్లు సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె. రాజు అన్నారు. మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 31న రాత్రి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించినా, రోడ్లపై కేక్ కటింగ్‌లు చేస్తూ డీజె సౌండ్‌లతో ఇబ్బందులు కలుగజేసిన మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**- కడారి రాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ కార్మికులకు రావలసిన నాలుగు నెలల ఏరియాస్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్మిక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం రావలసిన 4నెలల ఏరియస్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా,సమాన పనికి సమాన వేతనం అన్న రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించి కుటుంబ పోషణకు నేషనల్ పే స్కేల్ చెప్పిన విధంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు.వారాంతపు సెలవులను దశలవారీగా వేతనంతో కూడిన పండగ సెలవులు,ప్రమాద భీమా 10 లక్షలు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలను కల్పిస్తూ,డ్రైవర్లు నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్,హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు అజ్జ వేణు,పంతం రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య తంగలపల్లి**



చిన్న లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పయ్యావుల కవిత,ఐలాపురం పరశురాములు, బోడపట్ల నాగలక్ష్మి,గుర్రం గోపాల్ లకు సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను పంపిణీ చేసిన నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపిటిసి బైర్నేని రాము లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాక్ డైరెక్టర్ మంద నారాయణ గౌడ్, శ్రీరాముల వెంకటేష్, అనీల్, మధు, ఎల్లయ్య, పరశురాములు, బాలరాజు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని 9మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 2,94,500 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి (గౌరి) శంకర్, ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, నాయకులు అక్క పెల్లి బాలయ్య జంగం రాజు గుడికాడి బాలయ్య దేశెట్టి రాజశేఖర్ యండి యదుల్లా గుడికాడి కుమార్, పెద్దవేణి మల్లయ్య బంగ్లా రాజాగౌడ్,లక్కం నాంపల్లి ఎగదండి మహేష్ వినోద్, బంటు ప్రసాద్ చంద్రం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్

**- ఎస్సై పృథ్వీధర్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



డిసెంబర్ 31 సందర్భంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అట్టి వాహనదారులపై కేసు నమోదు చేయబడును. ఆదివారం నుండి డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడును. ఎవరు అయినా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారి వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేయబడుతాయి. ఎవరింట్లో వాళ్లే సంబరాలు జరుపుకోవాలని బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ప్రకటన ద్వారా తెలిపారు.





# టీచర్స్ భవన్ మిగులు పనులు మంజూరుకి కృషి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణ అభివృద్ధికి 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినమని అవి మంజూరు కాగానే అసంపూర్తిగా ఉన్న టీచర్స్ భవన్ కాంపౌండ్ వాల్ మిగతా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పిఆర్టియు టిఎస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు సుధాకర్ రెడ్డి మంజూరు చేసిన టీచర్స్ భవన్ మిగులు పనులు పూర్తి చేస్తానని విద్యాభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాకు కేంద్రీయ విద్యాలయం ఏకలవ్య పాఠశాల త్వరలోనే మంజూరు కాబోతున్నాయని వార న్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినా పిఆర్టియు టీఎస్ అభ్యర్థి వంగ మహే ందర్ రెడ్డి శాసనమండలి ఎన్నికల్లో మిగతా సంఘాలను కలుపుకొని పోటీ చేయాలని వారన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి సమస్యలు పరిష్కరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ శాసనమండలి అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లుల మంజూరు చేపిస్తాని సిపిఎస్ రద్దు కొరకు ప్రయత్నిస్తాను 20 రోజులు నుండి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వారన్నారు. అనంతరం శాసనసభ్యులు 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఈ మాసంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను శాసనసభ్యులు సన్మానించార్ను. శాసనసభ్యులను మున్సిపల్ చైర్ పర్సన్‌ను పిఆర్పి టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2025 క్యాలెండర్ దాత ప్రవీణ్ చంద్ర, మహిళా సభ్యులు జమున, శశికళ, అనిత, చందన, ప్రశాంతి, శ్రీదేవి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య బీర్పూర్**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జగిత్యాల జిల్లా శాఖ 2025 సంవత్సరము టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బీర్పూర్ మండల కేంద్రంలోని గుట్ట వద్ద అతిథులు ముప్పాల రామచంద్రరావు, సూద కళ్యాణ్ కుమార్, ముక్క శంకర్, మసర్తి రమేష్, మండల విద్యాధికారి సిరప నాగభూషణం,సూద రాజేందర్, ఎనగంటి సామ్రాట్, చెరుపూరు సుభాష్, ఎడ్ల సుశీన్, రిక్కల ప్రభాకర్‌లు ఆదివారం ఆవిష్కరించారు. 2025 సంవత్సరము టి పి టి ఎఫ్ టేబుల్ క్యాలెండర్ శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు సూద కళ్యాణ్ జగిత్యాల సౌజన్యంతో రూపొందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గడిచిన 20 రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం నీరుగార్చాలని చూస్తోందని, కేజీబీవీ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా 317 జీవో బాధితులు అందరికి న్యాయం చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలు ఇతర బిల్లులన్నింటిని త్వరితగతిన చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పొడవు రఘుపతి యాదవ్, ఫెడరేషన్ సీనియర్ నాయకులు సంగనభట్ల రవీందర్,టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా నాయకులు చింత వెంకట సత్య ప్రకాష్, ఎక్కలదేవి రవి, టి నారాయణ, ఆర్ మహేష్, పి రాజ నరసయ్య, జి సత్యనారాయణ, వేముల సుధాకర్, భీమరాజు, వెంకటరమణారెడ్డి, రాజయ్య, వహీద్,గంగయ్య ,పి శ్రీనివాస్ వివిధ మండలాల బాధ్యులు కడారి ప్రకాష్, కృష్ణరాజన్, రాజ్ కుమార్, సుభాష్, రఘుపతి, తిరుపతి, రాజేష్,రాజశేఖర్, రవికుమార్, సంతోష్, అశోక్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి

# నా పూర్తి సహాయ సహకారం అందిస్తా

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య వెల్గటూరు**



అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు నా సహాయ సహకారం అందిస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అయ్యప్ప స్వాములకు హామీ ఇచ్చారు. వెల్గటూర్ మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు ఆదివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను తమ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్బంగా స్వాములు వెల్గటూర్ మండల కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయానికి స్థలాన్ని కేటాయించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విప్ ను కోరారు.వెంటనే స్పందించిన అడ్లూరి ఆలయ నిర్మాణం కోసం నా వంతు సహాయ సహకారం ఉంటుందని రెండు రోజుల్లో స్థల పరిశీలన చేసి భూమి పూజ చేస్తున్నట్లు స్వాములకు హామీ ఇచ్చారు. అదేవిదంగా శబరి యాత్రకు ఆర్టీసీ ద్వారా వెళ్లే స్వాములకు తమిళనాడు బోర్డర్ టాక్సీ మాఫీ కోసం రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఫోన్ ద్వారా మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా అయ్యప్ప స్వాములు విప్ లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ది శ్రీనివాస్,తిప్పర్తి చంద్రమౌళి, సంకోజు నరేష్, రామస్వామి, పెద్దురి భరత్, గంట్యాల రాజేందర్, బోడకుంటి రమేష్, పులి లక్ష్మణ్, గాలిపెల్లి జగదీశ్, మనీష్, మహేష్, సంకోజు సురేష్, గాజుల సుమన్, గుంత సంతోష్, సిరంగి లక్ష్మణ్, నరేందుల మోహన్, రంజిత్ రావు, గుండాటి సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య-కోరుట్ల**



స్వేచ్ఛ సాహితీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకీన్ పూర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కోరుట్ల పట్టణంలోని సురేఖ నర్సింగ్ హోమ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ మెగా శిబి రూమ్ లో డాక్టర్ సోమేశ్వర్ ఎండి, డాక్టర్ ఎండి శ్రీకాంత్, ఎంఎస్‌లు పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షులు రుద్ర నాగ రాజు, మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి మోహన్ రెడ్డి ,సింగల్ విండో డైరెక్టర్ వరి కంటి సాగర్, అంబటి కరుణాకర్, ఆర్ఎంపి వైద్యులుచిట్యాల శంకర్, పురుషోత్తం, బద్ది మురళి, కొక్కుల శ్రీనివాస్, చిట్యాల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్ ఆడ్లురి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్వీఎల్ఆర్ గార్డెన్‌లో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిస్వార్ధంగా పనిచేస్తూ విద్యార్థులకు సత్ప్రవర్తనతో కూడిన చదువును అందించి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతాడని అన్నారు. దేశ భవిష్యత్తు, సామాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని, జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవ తీసుకుని గురుకులాలను ఏర్పాటు చేశారని వివరించారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు భవిష్యత్తుకు బలమైన పునాది వేసేదే ఉపాధ్యాయులు లేనని అన్నారు. జగిత్యాల టీఆర్టిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ తుంగురి సురేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి చిన్నయ్య, ముక్కెర శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయానంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్, తదితులున్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప పడి పూజ

**- పాల్గొన్న ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం నవదుర్గా పీఠ క్షేత్రంలో తిగుళ్ళ విష్ణు శర్మ ఆధ్వర్యంలో మహా అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ప్రత్యేక వేదికపై అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్య ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనావలి జరిపారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉదయం గణపతి పూజతో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నవ దుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

**- ఎస్సై నవీన్ కుమార్**

**సూర్య-కథలాపూర్**



మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం పోలీసు స్టేషన్ లో విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31లాస్ట్ ఇయర్ అంటు యువకులు రోడ్డు మీదకు వచ్చి కేకులు కట్ చేసిన, పటాసుల పేల్చి ఇతరులకు ఇబ్బందులు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వ్యక్తులు తిరిగిన, విచ్చలవిడిగా తాగి రోడ్ల పై తిరుగుతూ అల్లర్లు చేసిన, ఒకే చోట గుంపులుగా చేరిన, మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. మద్యం సేవిస్తూ రోడ్డు ప్రమాదంలో అనుకో కుండా ఎదైనా జరిగితే వారి తల్లితండ్రులకు కడుపు కోత మిగిల్చవద్దని, కేసుల వల్ల యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డిజెలకు అనుమతులు లేవని అన్నారు.నూతన సంవత్సర వేడుకలను ఇంటి వద్దే చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

సోమవారం 30 డిసెంబర్ 2024




# సింగరేణి ఉద్యోగుల 'విశ్రాంతి'కి విలువివ్వండి

## - భారీగా రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం - ఇది ఒక అపురూప కలయిక - జీ ఎం కొప్పుల - ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్డ్ ఉద్యోగులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఎక్కడో పుట్టి...ఎక్కడో పెరిగి...ఇక్కడే సింగరేణి ఉద్యోగం చేసి...తిరిగి ఎక్కడో స్థిరపడ్డాము...కానీ సెంటినరీ కాలనీ లో సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విశ్రాంతి(రిటైర్డ్) సింగరేణి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో కలవడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని రిటైర్డ్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో 30 నుంచి 40 సంవత్సరాలు, ప్రకృతికి విరుద్ధంగా అష్ట కష్టాలు పడి పనిచేసిన విశ్రాంతి ఉద్యోగుల కు విలువ ఇవ్వండని రిటైర్డ్ ఉద్యోగులందరూ ముక్తకంఠంతో సింగరేణి యాజమాన్యంను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇలాంటి సమావేశం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతగానో బాగుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా రిటైర్డ్ ఉద్యోగులలో సంఘీభావం పెరుగుతుందని మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులందరూ తమ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి లేదా అతని భార్య మృతి చెందితే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సహాయం కింద అందించాలని ఆర్జీ–3 లో ఒక రెస్ట్ హౌస్ కు భూమి కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, పీ.పీ.ఓ కాపీలు విశ్రాంతి ఉద్యోగుల ఫోన్లకు మెసేజ్ అందేలా చూడాలని, సీపీఆర్ఎంఎస్ స్కీమ్ రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కు పెంచాలని, ఈ స్కీమ్ అమౌంట్ బ్యాలెన్స్ మెసేజ్ ద్వారా తెలియజేయాలని తీర్మానించారు. 01.01.2016



నుండి గ్రాడివిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా విశ్రాంతి కార్మికులకు సంవత్సరానికి అవుట్ పేషెంట్ కింద రూ 35 వేలు ఇవ్వాలని, ప్రతి లాభాల వాటా నుంచి 10 శాతం ఇవ్వాలని, పెన్షన్ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని, 11వ వేజ్ బోర్డు లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్, ఏరియర్స్ ఫిక్సేషన్ చేసి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి ఏరియా లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంతి ఉద్యోగులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని వారు తీర్మానించారు. కొన్ని సంవత్సరాల తర్వాత అందరూ ఒక వేదిక పైకి రావడంతో సంతోషంగా ఒకరిని ఒకరు అలింగనం చేసుకుంటూ యోగక్షేమాలు తెలుసుకోవడం ఒక పండగ వాతావరణం కాన వచ్చింది. వీరందరూ చిన్న పిల్లల మాదిరిగా పాతకాలం నాటి క్రీడా పోటీల లో పాల్గొన్నారు. నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, కొత్తగూడెం, హైదరాబాద్, వరంగల్, హన్మకొండ, మంచిర్యాల్, కరీంనగర్, తదితర దూర ప్రాంతాల నుండి రిటైర్డ్ ఉద్యోగులు శ్రమకోర్చి రావడం జరిగింది. 250 మంది రిటైర్డ్ ఉద్యోగులు హాజరుకాగా,వీరందరికి గుర్తుగా ఒక్కొక్కరి భార్యాభర్తల ఫోటో అంటించిన మెమొంటో ను ప్రతి ఒక్కరికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతమ్ శంకరయ్య, వేగోళపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజ సమ్మయ్య, తోట మొండయ్య, పట్నం సత్యనారాయణ, పగడాల జగదీష్, పాముల శేషగిరి, గజ్జెల్లి వెంకన్న, చెల్లల జవహర్, కొప్పుల రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు నుంచి వచ్చా**

**- పాలేటి యాదవేందర్, రిటైర్డ్ ఉద్యోగి**

తనను సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల వాట్సాప్ గ్రూప్ లో చేర్చారు. తాను వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరులో ఉంటున్నా. ఎన్నో ఏళ్ల సింగరేణి సంస్థల ఉద్యోగం చేయడంతో అందర్నీ కలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి విచ్చేశా.

**అందరి సాధక బాధలు తెలిసాయి**

**- తోట మొండయ్య,రిటైర్డ్ ఉద్యోగి**

తాను సెంటినరీ కాలనీలో నివసిస్తాను. రిటైర్డ్ అయిన తర్వాత స్థానికంగా ఉంటున్నాను. విశ్రాంతి ఉద్యోగులతో సమావేశం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలి.

**పాత మిత్రులను కలిశాను**

**- వేగోళపు మల్లయ్య గౌడ్, రిటైర్డ్ ఉద్యోగి**

విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చాలా సంతోషించదగ్గ విషయం. ఎన్నో ఏళ్ల క్రితం పదవీ విరమణ పొంది వెళ్లిన వారి ని ఈరోజు కలవడం చాలా సంతోషంగా ఉంది. రాబోయే కాలంలో ఇటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలి.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, వీణవంక**

క్రీడాకారులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహరాజు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ లు కలిసి ప్రారంభించారు. సుమారు 20 క్రీడా జట్లతో పాటు 150 మంది



క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రే నాని, రాయనవేని తిరుపతి, దూలం నరేష్, గోనెల పెద్దులు, నల్లవెల్లి శంకర్, కిరణ్, పూదరి కుమార్, దూలం సురేష్, ప్రశాంత్, రాము, అనిల్, హరీష్, గణేష్, రాజు, మురళి, వివిధ గ్రామాల క్రీడాకారులు, క్రీడా అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతను చాటుదాం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



సమాజంలో నిరుపేదలైన పద్మశాలీల ఐక్యతను సమాజానికి చాటుదామని పలువురు పద్మశాలి కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆది వారం హుజురాబాద్ మండలం ఇందిరానగర్ శాలపల్లి గ్రామంలో పద్మశాలి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా చేనేత కార్మికుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, వివిధ గ్రామాల్లో చేనేత కార్మికుల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల శాలపల్లి గ్రామస్తులను అభినందించారు. వీరి స్ఫూర్తితో పలు ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, టీఆర్ఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, నాయకులు ఆడెపు సమ్మయ్య, కొక్కుల సమ్మయ్య, గుండేటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్కూరి శ్రీనివాస్ కుటుంబానికి

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలోని బిజెపి నాయకులు చిట్కూరు శ్రీనివాస్ నాన్నగారు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని కేంద్ర మంత్రి బండి



సంజయ్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కౌన్సిలర్ వేముల చంద్రశేఖర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌కు ఎంపికైన నిట్టూరు విద్యార్థులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఈనెల 30 నుండి జనవరి 2 వరకు వరంగల్ లో జరగనున్న సీఎం కప్ కు ఎంపికైన నిట్టూరు విద్యార్థిని విద్యార్థులు ఈనెల 18 19వ తేదీన జరిగిన జిల్లా స్థాయిలో ఎంపికై అత్యధిక ప్రతిభ కనబరిచినందుకు వీరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య గ్రామస్తులు వీరిని అభినందించారు. ఏ.వినయ్, ఎం.నవీన్, ఏ. నగేష్, అశ్విన్, బి. వినయ్ గర్ల్స్ విభాగంలో ఏ.సాత్విక, అక్షర, ఈ. లావణ్య, ఏం.డి టీనా, బి. వర్ష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పేరు పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. వీరి యొక్క ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కవి బియ్యని తిరుపతికి పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ లోని అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం. కె.బి.యన్. కళాశాల ఆవరణలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం నిర్వహించారు. ఇందులో జరిగిన కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించే బియ్యని తిరుపతి పాల్గొని తెలుగు తల్లి మీద కవిత గానం చేశారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అన్నతమ్ములాగ కలిసి ఉండాలని తన కవిత గానం చేశారు. ముఖ్య అతిథులు ప్రముఖులు కవులు కళాకారులు సినీ రచయితలు ఆయనను అభినందించి శాలువాలతో సన్మానించి పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం. వి జి.భువనేశ్వర్ రావు, రసరాజు, చన్న వెంకట్రామయ్య, శశిరేఖ ధర్మదేవ ప్రసాద్, భువన చంద్ర, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, పలువురు సినీ గేయ రచయితలు, తెలంగాణ కవులు గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని శారద విద్యానికేతన్ పాఠశాలలో 2006 –2007 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం సమావేశం అయ్యారు. పూర్వ విద్యార్థులంత ఒకే చోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులతో శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందించారు. అలనాడు పాఠశాలలో చేసిన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌ని కరీంనగర్ లోని రేకుర్తి హనుమాన్ ఆలయ పరిసరాల్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సభ్యులందరిని అభినందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఉద్యోగుల వెంట తను ఎప్పుడూ ఉంటానని తెలియచేసారు.సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ,జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్,చంద్రకళ,పబ్లిసిటీ సెక్రటరీ కిరణ్, కార్యవర్గ సభ్యులు శేఖర్,భాగ్యలక్ష్మి,శ్రావ్య పాల్గొనడం జరిగింది.

# కరీంనగర్ ఫిలిం సొసైటీ జాతీయస్థాయి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయం

## - మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు - నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక
## - కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఫిలిం సొసైటీకి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని శాసనమండలి సభ్యుడు మాజీ సభ్యుడు, ఫిలిం సొసైటీ సలహాదారుడు నారదాసు లక్ష్మణరావు అన్నారు. ఆయన ఆదివారం కరీంనగర్ ఫిలిం భవన్ లో కరీంనగర్ ఫిలిం సొసైటీ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1977 నుండి 47 సంవత్సరాలుగా అప్రహాతంగా కొనసాగుతున్న ఫిలిం సొసైటీ కార్యక్రమాల వెనుక అనేకమంది సామాజిక చింతనాపరుల కృషి ఉందని గుర్తు చేశారు. అంపశయ్య నవీన్ మొదలు పొన్నం రవిచంద్ర వరకు అనేకమంది కృషి ఫలితంగానే ఫిలిం సొసైటీ ముందుకు సాగుతుందని అభినందించారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ సభ్యుల సూచన మేరకు ఫిలిం అప్రిసియేషన్ కోర్స్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే షార్ట్ ఫిలిం ప్రోత్సహించే ఉద్దేశంతో చిన్నితెర పేరున పోటీలు నిర్వహిస్తున్న విషయం




గుర్తు చేశారు. రానున్న రోజులలో ఫిలిం సొసైటీ కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం రవిచంద్ర అధ్యక్షతన ఫిలిం సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2025 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ప్రముఖ జర్నలిస్టు పిఎస్ రవీంద్ర, ఫిలిమ్ సొసైటీ సలహాదారు వరాల మహేష్ వ్యవహరించారు.

**- కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర**

ఫిలిం భవన్‌లో ఈ రోజు జరిగిన 47వ సర్వసభ్య సమావేశంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర వరసగా



ఏడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోలా రాంచంద్రారెడ్డి, సయ్యద్ ముజఫర్, కార్యదర్శిగా కె.లక్ష్మి గౌతమ్, కోశాధికారిగా చెన్న అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కొమురవెల్లి వెంకటేశం, తోడుపునూరి దశరథం, కార్యవర్గ సభ్యులుగా ఆర్.వెంకటేశ్వరరావు, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, టి. అశోకరావు, నార్ల చంద్రమౌళి, మాడిశెట్టి గోపాల్, మునిపల్లి ఫణిత,కందుకూరు అంజయ్య, రుద్ర శంకరయ్య, ఇనుగుర్తి రమేష్,శ్రీమంతుల సదాశ్రీ, చింత సురేష్, రాచకొండ చక్రధర్, వి లక్ష్మణ్ కుమార్, ఓపి రఘురాంలు ఎన్నికయ్యారు.సలహాదారులుగా నారదాసు లక్ష్మణరావు, జీవీ శ్యాంప్రసాద్ లాల్, వరాల మహేష్ వ్యవహరిస్తారు.

---

## సీ ఎం గారు...
# సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
## - పలు ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు.ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 20 రోజుకు చేరడంతో తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి, తెలంగాణ టీచర్స్ యూనియన్ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,జిల్లా, మండల నాయకులు, పిఆర్ టి యు టి ఎస్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, పిఆర్ టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, తెలంగాణ సమగ్ర శిక్ష రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో



ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారిని రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటిస్తే ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి,ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి,జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర, శ్రీనివాస్,భరత్ కేజీబీవీ ప్రత్యేక అధికారులు,పీజీసీఆర్టీలు, సి ఆర్ టి లు, డిపిఓ స్టాప్,ఐఇఆర్పిలు, సిఆర్పిలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, మెసెంజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# పేద విద్యార్థులకు ఫీజు రాయితీతో కూడిన కార్పోరేట్ చదువు
## - శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి - పదోతరగతి విద్యార్థులకు శ్రీ చైతన్య స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదో తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100% వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను,బహుమతులను అందించడానికి శ్రీచైతన్య IIT-JEE &NEET ACADEMYనందు తేది 29-12-2024న స్కాలర్షిప్ టెస్ట్ ను నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత యం. రమేష్ రెడ్డి తెలిపారు.ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటి-జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్సెట్ శిక్షణ తో పాటు ఇంటర్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో తమ శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్లు నిర్వహించినట్లు



తెలిపారు. తాము నిర్వహించిన స్కాలర్షిప్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. స్కాలర్ షిప్ టెస్టు 2403మంది విద్యార్థినీ, విద్యార్థులు హజరయ్యారు అని తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా 100% వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్టాప్, 2,3,4,5 బహుమతులకు టాబ్స్, రివార్డులు అందజేస్తామని అన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్ట్లు విజయవంతం చేయడానికి దోహదపడిన తల్లిదండ్రులకు, స్కూల్ యజయాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయడానికి కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాని అభినందనలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య ల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియమ్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

---

## జనజీవన స్రవంతిలో కలవాలి

**-మెట్ పల్లి డిఎస్పి అడ్లూరి రాములు**

**సూర్య-కోరుట్ల**



సుమారు 40 సంవత్సరాల క్రితం అప్పటి రాడికల్ విద్యార్థి సంస్థకు ఆకర్షితుడై దళంలో చేరిన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన తిప్పిరి తిరుపతి జనజీవన స్రవంతిలో కలవాలని మెట్ పల్లి డి.ఎస్.పి అల్లూరి రాములు కోరారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని ఆయన నివాసానికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అప్పుడు విప్లవ సాహిత్యానికి ఆకర్షితులై దళములో చేరిన ప్రతి ఒక్కరు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. కుటుంబ సభ్యులకు ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా గడపాలని అన్నారు. స్వచ్ఛందంగా వచ్చి లొంగిపోతే వారిపై ఉన్న రివార్డులను అందించడంతోపాటు ప్రభుత్వపరంగా కూడా ఆదుకోవడం జరుగుతుందన్నారు. తిప్పిరి తిరుపతి ఎక్కడ ఉన్నా స్వచ్ఛందంగా దళాల నుండి తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు,ఎస్ఐ శ్రీకాంత్, తిరుపతి కుటుంబ సభ్యులు తిప్పిరి రాజనర్సు, తిప్పిరి గంగాధర్, తిప్పిరి వంశీ తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

**- కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**

**సూర్య-కోరుట్ల**



నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కోరుట్ల సర్కిల్ పరిధిలో జరగకుండా చూడాలని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 31, జనవరి 1న జరుపుకునే వేడుకలలో ప్రజలు మద్యం తాగి రోడ్లపైకి వచ్చి చట్ట వ్యతిరేక కళాపాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. డిసెంబర్ 31న యువకులు అతిగా మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి నానా ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మైనరు పిల్లలకు వారి తల్లి దండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి న్నట్లయితే పిల్లలు మద్యం తాగి రోడ్లపైకి వస్తేవాహనాల తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి వారి యొక్క తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. రోడ్లపై కేకులు కట్ చేస్తూ డీజేలు పెట్టి నృత్యాలు చేయడం వంటి పనులకు అనుమతులు లేవని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి రోడ్లపైకి రాకుండా ఉండాలని అన్నారు. ఇట్టి నిబంధనలను పాటిస్తూతమకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని సిఐ కోరారు.

## లేడీస్ ఎంపోరియం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల లేడిస్ ఎంపోరియం యూనియన్ ప్రమాణ స్వికారం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, హాజరై శుభాకాంక్షలు తెలిపారు.లేడిస్ ఎంపోరియం సంఘం కార్యవర్గ ప్రమాణ స్వికారంలో అధ్యక్షులుగా దీటి అంజయ్య పటేల్, ప్రదాన కార్యదర్శి ఊటూరి శ్రీధర్, కోశాదికారి నీలి వేణు మాధవ్,జాయింట్ సెకరటరి అజీజ్ నూరి, గౌరవ అద్యక్షులు కొత్త పెల్లి నాగభూషణం, ములస్తం మల్లికార్జున్, కోట శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఉప్పునీటి గంగాధర్, ఎస్ ఆంజనేయులు,ఏ సత్యనారయణ, జితేంద్ర కుమార్, చిన్నారెడ్డి, ఉపాద్యక్షులు వనమాల రవి, కొత్తపెల్లి అశ్విన్, కొక్కల రమేష్, ఖాందేశ్ శ్రీనివాస్, యం కైలాసపతి,చుక్క వేణు, శేరు సంజీవ్, శ్రీమంజరి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బి ఓంక్రాంత్, బి శ్రీనివాస్, దీటి లక్ష్మణ్, డైరెక్టర్లు, సంఘ సబ్యులు వైస్ చైర్మేన్ గోలి శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షులు కమటాల శ్రీనివాస్,ప్రదాన కార్యదర్శీ ఫెద్ది శ్రీనివాస్, కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, చుక్క నవీన్, కిరాణ సంఘం అద్యక్షులు శీల శ్రీనివాస్, మెడికల్ షాప్ సంఘం అద్యక్షులు హరి ప్రభాకర్, హోల్ సేల్ షాప్ సంఘం అద్యక్షులు ఊటూరి నవీన్, వాఖ్యాత పాంపట్టి రవీందర్ నిర్వహించారు.హోల్ సేల్ వ్యాపారస్తులు,ప్రజా ప్రతి నిదులు, నాయకులు పాత్రికేయులు తదితరులు పాల్గోన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని వెంకటపూర్ గ్రామాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు సందర్శించారు గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన కృష్ణారావు పల్లె ప్రకృతి వనంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని వెంటనే శుభ్రపరిచలని అధికారులను కోరారు.

# శభాష్ డాక్టర్ సాయి లఖన్

## - అమెరికా వైట్ హౌస్‌లో ఆరోగ్య పాలసీపై ఉపన్యాసం
## - అవార్డులు, ప్రశంసలతో తెలంగాణకు గర్వకారణం



**సూర్య, హుజురాబాద్**

అమెరికాలోని వైట్ హౌస్‌లో ఇటీవల గుండె సంబంధ వ్యాధులు - రక్షణ అనే అంశాలతో కూడిన ఆరోగ్య పాలసీపై ఉపన్యాసం ఇచ్చి హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ క్యాస సాయి లఖన్ శభాష్ అనిపించుకున్నాడు. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడకు చెందిన క్యాస ఉపేందర్-శోభ రాణి దంపతుల కుమారుడైన సాయి లఖన్ హుజురాబాద్, హనుమకొండ, విజయవాడ లలో ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేసి ఎంబిబిఎస్ కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో పూర్తి చేశారు. హౌస్ సర్జన్ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారు .అనంతరం హైదరాబాదులోని కేర్ ఆస్పత్రిలో, డాక్టర్ రెడ్డి ఫార్మసిటికల్‌లో, కరోనా సమయంలో బెంగళూరులోని ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్యశాలలో డాక్టర్‌గా, జనరల్ మేనేజర్ గా పనిచేసి ఎంతోమంది కోవిడ్ బాధితులకు వైద్యం అందించి సాయి లఖన్ మంచి పేరు తెచ్చుకున్నారు. భారతదేశంలో కోవిడ్ సమయంలో డాక్టర్ సాయి లఖన్ చేసిన సేవలను గుర్తించిన బెంగళూరు ఎయిర్ పోర్ట్ వారు పెర్ఫార్మెన్స్ ఎక్సెంట్ అవార్డు 2022లో అందజేశారు. అనంతరం అమెరికాలోని డల్లాస్‌లో 2023లో



యుటిడిలో ఎమ్మెస్ పూర్తి చేశారు. తర్వాత యూటీడీలో ఈఎస్ఈపి (ఎలైట్ స్కాలర్ లీడర్ షిప్) పూర్తి చేశారు. హార్వార్డ్ మెడికల్ స్కూల్ లో కార్డియాలజీ విభాగంలో హెల్త్ కేర్ లీడర్ షిప్, మేనేజ్మెంట్ ప్రోగ్రాంలో పట్టభద్రుడు అయ్యాడు. డల్లాస్ లోని యూనివర్సిటీ టెక్సాస్ వారు వైద్య రంగంలో డాక్టర్ సాయి లఖన్‌కు 2024 "స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు"ను అందజేశారు. ప్రస్తుతం ఆయన మసాచు సెట్స్ హార్వార్డ్ మెడికల్ స్కూల్లో జనరల్ హాస్పిటల్ లో క్లినికల్ రీసెర్చ్ కార్డియాలజీగా పనిచేస్తున్నారు. మరో ఏడాది తర్వాత అమెరికాలో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే అవకాశం పొందనున్నారు. హుజురాబాద్ లాంటి ప్రాంతం నుండి అమెరికా వెళ్లి అక్కడ ప్రముఖ వైద్య కళాశాలలో విద్యను అభ్యసించడమే కాకుండా కార్డియాలజీ విభాగంలో ఎన్నో అవార్డులు, ప్రశంసలు పొందిన డాక్టర్ క్యాస సాయి లఖన్ పుట్టిన హుజురాబాద్‌కే కాకుండా తెలంగాణకు కూడా గర్వకారణంగా నిలిచాడు. ఎపిక్ సాఫ్ట్వేర్, ఈ క్లినికల్ వర్క్స్, క్లినికల్ మానిటరింగ్ లలో మంచి నిష్ణాతుడిగా పేరుపొందాడు. కాగా కార్డియాలజీ విభాగంలో మంచి పరిణితి పొందిన డాక్టర్ సాయి లఖన్ వైట్ హౌస్ లో జరిగిన ఆరోగ్య రక్షణ పాలసీపై ఉపన్యాసం ఇచ్చి అక్కడి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాడు. అమెరికాలో అవార్డులు, ప్రశంసలు పొందిన డాక్టర్ సాయి లఖన్ ను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ గంధేరాధిక- శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పలువురు విద్యాభిమానులు అభినందనలు తెలిపారు.

# రసవత్తరంగా సాగిన కరీంనగర్ లారీ అసోసియేషన్ ఎన్నికలు

## - అధ్యక్షుడిగా రేగొండ కిషన్, కార్యదర్శిగా ఎండి సాజిద్, కోశాధికారిగా మిన్ హాజ్ ఘనవిజయం

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని బొమ్మకల్ శివారు బైపాస్ రోడ్‌లో గల లారీ అసోసియేషన్ కార్యాలయంలో కరీంనగర్ పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రసవత్తరంగా కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగింది. కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ లోమొత్తం ఓట్లు..224 కాగా..211 ఓట్లు పోలయ్యాయి. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలోనే ఓట్ల లెక్కింపు కార్యక్రమం కొనసాగింది. కరీంనగర్ పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా రేగొండ కిషన్ 11 ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి తోట సత్యనారాయణ పై గెలుపొందారు.



కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్ సలీం సాజిద్ 168 ఓట్లు సాధించి మూడంతుల భారీ మెజారిటీతో విజయం నల్లేరుపై నడకగా కొనసాగింది. కోశాధికారిగా మిన్ హజ్ మెజారిటీ ఓట్లు సాధించి ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా ఖాజా యూసుఫోద్దీన్, షేఖ్ సర్వర్, జాయింట్ సెక్రటరీ మతీన్ బిన్ అలీ, మీర్జా వసిఉల్లా బేగ్, కనుక రాజులు ఎందుకైనట్లు ఎన్నికల అధికారి ఇ. మధుసూదన్ రావు న్యాయవాది గుర్తిస్తాయి ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. నూతన సభ్యుల ఎన్నిక పట్ల సన్ రైజ్ ట్రాన్స్ పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సమద్ నవాబ్, కాచం రవీందర్, చింతకింది శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, మురళీ యాదవ్ తదితరులు గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఐక్యంగా ఉండి హక్కులను పోరాడి సాధించుకుందాం

**సూర్య-గోదావరిఖని:**



ఎల్లాపు(ఎల్లాపి) సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి హక్కులను పోరాడి సాధించుకోవాలని జెమిని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ చంద మురళి మనోహర్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇక్కడి ఎన్టీపీసీ లోని ఆరావ్ ఎటర్న రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఆవరణలో రాబోయే నూతన సంవత్సరానికి సంబంధించిన ఎల్లాపు సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. గోదావరిఖని యూనిట్ ఎల్లాపు సంఘం గౌరవ అధ్యక్షులు పుప్పాల విక్రమసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షులు బేతి ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి తులా నాగేందర్ రావు గోదావరిఖని యూనిట్ కుల గణన నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు ఎల్లాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సాహితి రంగంలో పరిమళిస్తున్న అశ్విని

### - తెలుగు మహాసభల్లో సన్మానం

**సూర్య, హుజురాబాద్**



తెలుగు భాష పై ఉన్న మక్కువతో పలు రచనలు చేస్తూ వ్యాసాలు రాస్తూ తన భాషా పటిమను భాషాభిమానులకు రుచి చూపిస్తూ సాహితీ రంగంలో అశ్విని స్థానం సంపాదించుకుంది. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ పట్టణానికి చెందిన మాడిశెట్టి అశ్విని హుజురాబాద్ లోని మైనారిటీ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన అశ్విని బోధనలోనే గాక సాహిత్య రంగంలో కూడా రాణిస్తూ పలు సంస్థల ద్వారా సాహితీ సేవ చేస్తూ, పురస్కారాలు, ప్రశంసలు అందుకుంది. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభలో తన కవితా గళాన్ని వినిపించి సుప్రీమ్ కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి ఎన్.వి. రమణ, మండలి బుద్ధ ప్రసాద్, పద్మ విభూషన్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌ల చేతుల మీదుగా సన్మానం పొందింది. ప్రపంచ తెలుగు మహాసభల్లో సన్మానం పొందిన అశ్విని భాషాభిమానులు, విద్యాభిమానులు ప్రశంసించారు.

## వైభవంగా సుందరేశ్వర స్వామికి ఫలపంచామృతాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో భోలాశంకరుడైన సందరేశ్వర స్వామి వారలకు విశేష అభిషేకం,ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## శ్రీరామ క్లినిక్‌లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్‌లో గల శ్రీరామ పాలి క్లినిక్‌లో ఆదివారం ముందస్తు నూతన సంవత్సర 2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ బెస్ట్ న్యూరో సర్జన్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్. మధు బాబు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నంబి భరణి కుమార్, మూషికే శ్రీనివాస్,తిరుపతి గౌడ్, దీపిక, సునీత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో న్యాయవాది

### - హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంకమ్మ తోటకు చెందిన బెజ్జంకి శ్రీకాంత్ ప్రముఖ న్యాయవాది హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు సామాజిక సేవలో నిరంతరం ముందు ఉంటూ సమాజంలోని అభాగ్యులకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరి ప్రశంసలను అందుకుంటున్నారు. గత సంవత్సర కాలంలో గో సంరక్షణ లక్ష్యంగా గోశాలలో ఎవరి జన్మదిన వేడుకలు జరిగిన అక్కడ గోవులకు ఆహారం అందించడమే లక్ష్యంగా యువతకు ఎంతో స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతున్నారు. వారి సేవలను పలువురు



అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాగే మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి ప్రజా నాయకుడిగా ప్రజలకు సేవ చేసి చెరగని ముద్ర వేసి రాజకీయాలలో రాణించాలని పలువురు ఆకాంక్షించారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా సాయి

**సూర్య, హుజురాబాద్:**

తెలంగాణ చేనేత ఐక్య వేదిక పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హుజురాబాద్‌కు చెందిన కుడికాల సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని, వారి అభ్యున్నతి కోసం పాటుపడుతూ సేవలు అందిస్తున్నానని అన్నారు.

## సబ్ కమిటి ఉద్యోగ సంఘాలతో సమావేశం జరపాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి మండలి సబ్ కమిటీ ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించాలని తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయుల పెన్షనర్ల కార్మికుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముజాహిద్ హుస్సేన్ కోరారు. ఆదివారం అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల పెన్షనర్ల సంఘాలు, ఇతర సంఘాల నాయకులతో మాట్లాడిన అనంతరం మంత్రుల ఉప కమిటీ వేసిందని అన్నారు. కమిటీ వేసి మూడు నెలలు అయినప్పటికీ ఇప్పటి వరకు ఆ కమిటీ కార్యాచరణ కార్యరూపం దాల్చలేదని అన్నారు. మూడు నెలలు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం జరగకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం స్పందించి కమిటీ సమావేశాలు నిర్వహించి ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని నివేదిక తయారు చేయాలని ఆయన కోరారు.

## జగిత్యాలలో కిడ్నాప్ కలకలం

### - కిడ్నాపర్ ను చితకబాది టౌన్ పిఎస్ లో అప్పగించిన స్థానికులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో బాలిక కిడ్నాప్ యత్నం సంఘటన ఆదివారం కలకలం రేపింది. జగిత్యాల కొత్త బస్టాండ్ సమీపంలో ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అప్పుడే బస్సు దిగి తల్లి, కూతుర్లు ఆటో కోసం ఎదురు చూస్తుండగా ఇంతలో బాలిక ను ఎత్తుకుని అక్కడి నుండి పరార్ అవుతున్న



కిడ్నాప్ చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తిని చూసి తల్లి అరిచింది. కిడ్నాపర్ ను గుర్తించి అడ్డుకుని స్థానికులు చితకబాది పోలీ సులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పీఎస్‌కు తరలించారు.నిందితుడు ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన నవీన్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

**- ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం - జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ , డ్రంక్ అండ్ డ్రైవ్**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంతోషాల మధ్య, ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా క్యూఆర్టి, స్పెషల్ పార్టీ, సిసిఎస్, స్పెషల్ బ్రాంచ్, ఐటీ సెల్ టీం, షీ టీం బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల



వరకు పూర్తి కావాలని, తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తానని తెలిపారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని సూచించారు. అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించి నట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

# అతి త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం

**- టియుడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్**

**సూర్య కరీంనగర్ టౌన్**

టియుడబ్ల్యూజె (ఐజెయు) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశాన్ని స్థానిక ప్రెస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలంగా కరీంనగర్, హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై నెలకొన్న సమస్య పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం జిల్లా శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. కరీంనగర్ పట్టణంలో ఇళ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులు, పొందవలసిన జర్నలిస్టులు సమిష్టిగా కృషి చేస్తే సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా




వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్ మాట్లాడుతూ త్వరలోనే కరీంనగర్, హుజరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల పక్షాన జిల్లా కమిటీ పోరాటం చేయాలని స్పష్టం చేశారు. వీటితోపాటు జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండాగా పెట్టుకున్న అంశాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ప్రమాద బీమా, హెల్త్ కార్డులు, శిక్షణ తరగతులు, సబ్ కమిటీలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. సభ్యులు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం పలు ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదం తోపాటు సబ్ కమిటీలను నియమించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్‌లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి, రాష్ట్ర నాయకులు బల్మూరి విజయసింహారావు, నర్సింగోజు మహేంద్ర చారి, ఒంటెల కృష్ణ, ఈద మధుకర్ రెడ్డి, మార్త ప్రకాష్, సయ్యద్ ఇమామ్, కోశాధికారి గాజుల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండి సుకూర్, ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు దాడి సంపత్, పోలు సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, డి రాజశేఖర్, సిరిసిల్ల అనిల్ కుమార్, డి కుమారస్వామి, బి తిరుపతి, మోసిన్ మొయినుద్దీన్, బి పరుశురాం గౌడ్, నర్సింగం, చేతన్ క్రాంతి, కె రఘు, మహమ్మద్ రఫీ, కె గంగ రాజు, ఎస్ రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ పాఠశాలలో యూలో టేక్కి, రోబోటిక్స్ ప్రాజెక్టు ప్రదర్శన

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో ఆదివారం రోజున యూలో టేక్కి, రోబోటిక్స్ ప్రాజెక్టుల ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సబ్జెక్టులో భాగంగా కంప్యూటర్స్ సైన్స్ ను పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు రోబోటిక్స్, కోడింగ్ ప్రోగ్రాం ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగింది. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ప్రోగ్రాం నేర్పిస్తున్నారు. కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల రోబోటిక్ ప్రాజెక్టులో పొల్యూషన్ బ్యాచ్ బ్లాక్ బుక్ గెస్ట్ కౌంటర్ మొదలగునవి, కోడింగ్ లో




భాగంగా క్విజ్ టైం , కాన్వా ఫార్మ్ , పైథాన్, హెచ్టిఎమ్ఎల్, ఇంటర్నెట్ సేఫ్టీ, ప్రాఫిట్ అండ్ లాస్ క్యాలిక్యులేటర్ మొదలగునవి ప్రోగ్రాంలో తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్వాలిటీ కోఆర్డినేటర్ కె. అశోక్ రెడ్డి, బి. సురేందర్ రెడ్డి, ప్రకాష్, సుధాకర్ రెడ్డి, యూలో టేక్కీ నుండి స్కూల్ సక్సెస్ మేనేజర్ భానుచందర్, ఏరియా సేల్స్ మేనేజర్ అలెగ్జాండర్, పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణతో విద్యార్థులు కొత్తగా ఆలోచించ గలుగుతారన్నారు. ఈ రోబోటిక్స్ ప్రాజెక్టులలో సర్వో స్వీప్, మాన్యువల్ బూమ్ బారియర్, అదేవిధంగా కోడింగ్ లో క్విజ్ టైం కాన్వా ఫార్మ్ చాలా ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో ఉన్న జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలని ఎంఈఎఫ్ నాయకులు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ప్రపంచ మాదిగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫోరం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా 22 కోట్లు జనాభా కలిగిన ఏకైక జాతి మాదిగలని, మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలని అన్నారు. మాదిగల జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసి మాదిగలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, మోరే సతీష్, రాం రాజేశ్వర్, రాం సారయ్య, మేకల మల్లేష్, అంబాల రవీందర్, ఇమ్మడి కమలాకర్, రుద్రారపు రవి తేజ, మానేటి సంపత్, గాజుల సంపత్, మొలుగూరి కొమురయ్య, బొడ్డు ఐలయ్య, అరికిళ్ళ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నృత్య కళలో రాణిస్తున్న చిన్నారి ఆధ్య

**- కూచిపూడి నృత్యం"లో ఆధ్య ప్రతిభ**

**- ప్రముఖ సామాజిక వేత్త అనుమల్ల చంద్రమౌళి, వరలక్ష్మి హర్షం, అభినందనలు**

**001,సూర్య కొత్తపల్లి జీ**



కొత్త పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త,కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి-వరలక్ష్మి దంపతుల తనయ పెరుమాల్ల చందన-అనిల్ కుమార్ దంపతుల కుమార్తె చిన్నారి ఆధ్య చదువులోనే కాకుండా ప్రాచీనకళ కూచిపూడి నృత్యం లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ నృత్య కళా రంగంలో రాణిస్తుంది. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,వైజాగ్‌లో ఐటిడిసి అధ్వర్యంలో నిర్వహించిన "ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్-2024" పెరుమాల్ల ఆద్య పాల్గొని,4వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అనుమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ గత మార్చి-2024లో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలో విశేష ప్రతిభ కనబరచి "ప్రతిభా పురస్కారం"పొందిందని, వైజాగ్ లో ఐటీడీసీ అధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలో పాల్గొని 4 వ స్థానాన్ని కైవసం చేసుకోవడం హర్షణీయమని, చిన్నారి ఆధ్య ఇదే స్ఫూర్తితో ప్రాచీనకళా రూపమైన "కూచిపూడి"నృత్యం లో మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో ఉత్తమ అవార్డులు,పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించి, చిన్నారికి ఆశీస్సులు అందించి,అభినందించారు.

## కరాటే పోటీలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హన్మకొండలో జరిగిన కియో జపాన్ షోటోకాన్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో హుజురా బాద్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు బహు మతులు సాధించినట్లు గ్లోబల్ షోటోకాన్ కరాటే డు ఇండియా జిల్లా అధ్యక్షులు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. ఈ పోటీలలో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించిన వారిలో ఎస్కే సాదుల్లా బాబా కటాస్ లో గోల్డ్ మెడల్, జున్ను కావ్య, ఎండి. హుమేరా, తస్లీమ్, జి. నక్షత్ర, సిహెచ్. సాయి చరణ్ సిల్వర్ మెడల్, సిహెచ్. ఆదిత్య వర్ధన్లు సాధించారని ఆయన తెలిపారు. కరాటేలో విశేష ప్రతిభ కనబరిచిన వీరిని కరాటే మాస్టర్ జలీల్‌ను పలువురు అభినందించారు.

## దమ్మక్కపేట పోచమ్మ దేవాలయంలో చోరీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేటలోని పోచమ్మ దేవాలయంలో శనివారం రాత్రి చోరి జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో సుమారు 1.50 రూపాయల విలువ గల వస్తువులు చోరీ అయినట్లు వారు తెలిపారు.

